ఎ ౪౪
౩౮౧౦

గోలకొండ పత్రిక

ప్రతిసోమ గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

౧౦౨౧౬౩

శ్రీరస్తు

విజయా డైరీ

౧౯౪౪ లో తెలుగులో
వర్ణ క్రమముతో అంద మైన
సైజులో అందమైన ధరలో
దొరుకుచున్నది కొలదిప్రతులు మాత్రమే
మిగిలియున్నవి
ప్రతి ౧-౦-౦
విజయ స్టోర్సు జనరల్ మర్చంటు
కాంగ్రెసు ఆఫీసు ఎదుట
హైదరాబాదు దక్కన్

సంపుటము ౧౯ | హైద్రాబాదు దక్కన్ తారణ సం. ఆశ్వీజ శు. ౪ (౧౯-౧౦-౧౯౪౪) గురువారము | సంచిక ౩౯

సీగ్ ఫ్రీడ్ శ్రేణి అయిదుచోట్ల భేదింపబడ్డది

ఆఖెన్ నగరవీధులలో హోరాహోరీయుద్ధం

బర్మారంగం

చిండ్విన్ రంగంలో చెప్పుకోదగ్గ మార్పు లేమీ కలుగలేదు. మిచ్చినారంగ పరిస్థితులు కూడా ఇంతే. ఉత్తరబర్మాలో బ్రిటిష్ కక్ష్యదళాలు హూపిన్ రైలు మార్గాన పురోగమిస్తున్నవి.

ఆరకాన్ రంగంలో మాంగ్డాకు దక్షిణంగా వున్న మిత్రస్థావరాలపై జపానువారు అనేక సార్లు ముట్టడి జరిపినారు. కాని మిత్రబలాలు అంతరిమి వేసినవి. పంచమభారతీయదళం మణిపూరు నది దక్షిణతీరాన్ని చేరుకున్నవి.

జర్మన్ రంగం

సీగ్ ఫ్రీడ్ శ్రేణిని అమెరికన్ దళాలు భేదించినట్లే వార్తాపాఠకులు చదివియే యున్నారు. ఇంతవరకు ౫ స్థానాలలో పై శ్రేణిని భేదించి అమెరికన్ నివహాలు జర్మన్ భూభాగంలోనికి చొచ్చుకొని పోతున్నాయని మిత్రమండలి యొక్క ప్రధానకార్యాలయం ప్రకటిస్తూవున్నది.

ఆఖెన్ నగరానికి ప్రమాదం ఏర్పడింది. అమెరికన్ దళాలు నగరంలో ప్రవేశించినవి. నగరమధ్యంలో యుద్ధం హోరాహోరీగా జరుగుతూవున్న, రోజ్ అరణ్యంగుండా కొన్ని దళాలు చొచ్చుకొనిపోయి ఆఖెన్ వైపునకు పురోగమిస్తున్నవి. మరికొన్ని మిత్రదళాలు స్టోల్ బర్గును దాటి ముందుకు సాగుతున్నవి. మొత్తం పై ఆఖెన్ నగరం ప్రమాదావస్థలో నున్నది.

సీగ్ ఫ్రీడ్ శ్రేణికి ౩౦ మైళ్ళదూరంలో వున్న కలోనునగరంపై గూడా అమెరికనులు దాడి సల్పినారు. శ్రేణిపొడుగున కలోన్ నుండి స్విస్ సరిహద్దువరకు జర్మనీ సైన్యాలపై మిత్రవిమానాలు బాంబుల వర్షం కురిపిస్తూవున్నారు. ప్రస్తుతం జర్మనులు రైను నది తీరాన నిలచి రక్షణకు పాటుపడుతూ వున్నట్లు కడపటివార్తలు తెలుపుతూ వున్నవి.

అమెరికను సైనికులిప్పటి వరకు ౩౩,౩౮౫ గురు జర్మనులను పట్టుకొన్నారని తెలుస్తూవున్నది.

ఫ్రాన్సు రంగం

అమెరికను బలాలు మోసెల్లి నదిని దాటి నాన్సీకి తూర్పుగా పురోగమిస్తున్నవి. ఈనాన్సీ ప్రాంతములో జనరల్ పోటనుసైన్యంతో జనరల్ పాచ (అమెరికన్ సప్తమ దళము) కలుసుకున్నది. ఇది జర్మనీ సరిహద్దులకు ముందంజవేస్తున్నది. పైన పేర్కొనబడిన అమెరికన్ సప్తమ దళానికి జనరల్ హెన్రీ సర్వాధిపతి యైనాడని ఒక ప్రకటన తెలుపుతూ వున్నది.

ఫ్రాన్సురంగంలో ప్రస్తుతం మాత్రం తీవ్రసంగ్రామం జరుగుతూ వున్నది. నగరవీధులు యుద్ధరంగంగా మారినవి జర్మనులు తీవ్రంగా ప్రతిఘటిస్తూనే వున్నారు. ౧,౦౦౦ జర్మనులు బంధింపబడ్డరని నగరం మిత్రసైన్యాల వశమైందని వార్తలు వచ్చినవి కాని ఇంకా దృఢపడలేదు.

రష్యారంగం

రష్యారంగంలో అంటే రష్యాజర్మన్ యుద్ధములో పూర్వార్ధం అంతమై ఉత్తరార్ధం ఆరంభమైనట్లుగావున్నది.

తూర్పు ప్రష్యాసరిహద్దున ౬౦ మైళ్ళ రంగం ఏర్పడ్డది. ఈ విశాలరంగంలో ఒక వైపు జర్మన్ యంత్రదళాలు మరొకవైపు సోవియట్ ఎర్రదళాలు హోరాహోరీగా పోరాడుతూవున్నవి.

అట్వియా రాజధాని నగరమైన సోఫియాలో ఎర్రదళాలు ప్రవేశించినాయనీ సోవియట్ పత్రిక తెలుపుతూవున్నది.

లట్వియా రాజధాని నగరమైన రీగాకు ఎర్రదళాలు ౨౦ మైళ్ళదూరంలోనే వున్నాయని జర్మన్ వార్త తెలుపుతూయున్నది.

—

౮ గురు మరణించిరి వందలకొలది ఇండ్లు కూలినవి

నగరంలో విపరీత వర్షాలు

౧౩ ఆదివారము నాడు ౪౮ గంటలకాలం విపరీతంగా వర్షం కురిసింది రాకపోకలు ఆగిపోయినవి, ఇంటి వారు ఇంటిబైటివారు బైటనుండిపోయిరి కిసాలా అబ్దుల్లా మహల్లాలో ౫ అడుగులనీరు కమ్మింది ఒకటొకటిగ ఇండ్లుకూలుతుంటే ఆర్త ఆవర్త పాతాలలో ప్రాణభయపోయింది తెల్లవారేవరకు (౨౧) ఇండ్లు పూర్తిగా కూలినావని తెలిసింది ఇంకా ఎన్నిటికి దెబ్బతగిలిందో తెలియదు

ఒక కట్టె మండీలోనుండి ౫ అడుగుల మందం ౧౨౦ గజముల పొడవుగల నీరు ఒకటేవరదలో కొట్టుకొనివచ్చిందంటే దాని వుధృతం ఎంతవిపరీతంగా వుండేనో, పరదృశ్యంతపెద్దదో పాఠకులు ఊహించుకోవచ్చును. ఈ పరిస్థితి చూచి సరఫెఖాను నవరుల్ మహాంగారికి టెలిఫోను ఇయ్యబడ్డది. (ఎందుకంటే ఈ మహల్లా సరఫెఖానులో చేరింది) కాని సర్పఖానునుండి ఎట్టిఏర్పాటు చేయబడలేదు కాని నగర పోలీసువారు పురపాలకశాఖవారు వచ్చినారు. కూలిపోయిన ఇండ్లలోని జనులను రక్షించడమేగాక మూతలులేపి పేటికలు మొదలైన వస్తువులు కష్టంమీద రక్షింపబడగలిగినవి గాని ఆహారపదార్థాలు, రాజ్యం కాపాడుట చేతకాలేదు.

ఇండ్లుకూలిపోయి నిలవనీడలేకయున్న వందల కొలది ప్రజలు మొజుంజాహి మార్కెటులోను ఇంకా అచటచట తలదాచుకొనిరి, తెల్లవారి రెండుగంటలవరకు ఒకరిని ఆదిగినవారు లేరు.

౮ గురి ఘోరమరణం

తెల్లవారుజామున ౫ గంటలకు చివరివాడి (అఫ్జల్‌గంజు వంతెన)లోని ఒక పప్పుగిర్ని గూడ కి౨ అడుగుల పొడవు ౧౫ అడుగుల ఎత్తుగల గుడిసెలపైబడ్డది. ప్రజలువచ్చి దుమ్ము ఇటికెలు ఎత్తివేసినారు. ఇద్దరుపిల్లలను రక్షించినా కాని నిద్రపోతూవున్న భార్యాభర్తలు చనిపోయినారు. మరోగుడిసెలో ఒకడు, ఇంకోగుడిసెలో ఇద్దరు స్త్రీలు ఒక పురుషుడు మరణించిరి. ఇట్లు ౮ గురి శవములు ఆ గోడక్రింద పడ్డవి.

ఈ పప్పుగిర్నిలో సుమారు ౧౨౦౦ సంచుల ఆహారపదార్థముండెను. దొంగనిల్వచేసినవి వ్యాపు సంచులుగూడ తెల్పినవని తెలుస్తూవున్నది ——

"దేశాంతరములందును, భారతీయ యుద్ధరంగములందును పనిచేయుచున్న సైనికుల కొరకు

'క్రిస్మసు సంవత్సరాది కానుకలకై విజ్ఞప్తి'

క్రిస్మస్ సంవత్సరాది కాలములు సమీపించుచున్న కొలది ఇళ్లు కుటుంబములు విడిచి దూరముగపోయి మన క్షేమమునకై తమ ప్రాణముల నొడ్డి ధర్మయుతమయిన ప్రపంచములో మానవస్వేచ్ఛా స్వాతంత్ర్యములను నెలకొల్పుటకయి పోరాడుచున్న సైనికుల వైపునకు మన దృష్టి మరలుచున్నది.

తుది గమ్యము సమీపించుచున్నది. గమ్యస్థాన మిప్పుడే కన్పించుచున్నది. యూరపులో యుద్ధము అంతమగుననియు; ప్రాచ్యయుద్ధముకూడా మన మనకొనిన దానికంటె ముందుగనే అంతమగుననియు అనిపించుచున్నది. అందుచే "క్రిస్మసు, సంవత్సరాది కానుకల" కొరకై ఇది నా తుది విజ్ఞప్తియని ఆశింతును.

మధ్య ప్రాచ్య దేశములందును ఇరాన్ ఇరాక్ ఇండియాసింహళములలోను పనిచేయుచున్న ప్రతి సైనికునకును "క్రిస్మస్ సంవత్సరాది కానుకను" పంపుటకు చేయబడిన అఖిలభారత ప్రణాళికలో హైదరాబాదు కూడ మొదటి నుండియు సహకారము చూపుచున్నది.

రు.౧౦౦లు గాని అంతకంటె ఎక్కువగాని ఈ నిధికి విరాళ మివ్వవలసినదని నేను విజ్ఞప్తి చేయుచున్నాను. మీరు వెనుక ఎంత ఉదారముగ విరాళముల నిచ్చిరో ఇప్పుడుకూడ అట్టి ఔదార్యమునే చూపెదరని విశ్వసించుచున్నాను.

౧ వ సెప్టెంబరు ౧౯౪౪

ఈ నిధి ౧౯౪౪ అక్టోబరు ౨౦ వ తేదినాడు మూసివేయబడును. దాని తర్వాత ఎట్టి విరాళమును స్వీకరింపబడదు.

(శ్రీ) బిరారు యువరాణిగారి సంతకము)

ఖుఫ్యాపోలీసు అధికార్లు మహాత్ముని దర్శించినారు

—

౧౫-౯-౧౯౪౪ నాడు ఖుఫ్యాపోలీసు అధికార్లు బిర్లాహౌసునకు వచ్చి మహాత్ముని దర్శించినారు. వారు బొంబాయిలో సంచలనం కలిగించినది. ఖుఫ్యాపోలీస్ సూపరింటెండెంటైన రావుబహద్దురు మోహనలాల్ దేశాయి మరియు ఖుఫ్యాపోలీసు ఇన్‌స్పెక్టరైన కుమారి ౧౧ గంటల ౨౦ నిమిషాలకు బిర్లా హౌసునకువచ్చి ౧౧ గం ౫౫ ని.లకు తిరిగివెళ్లిరి

వారురాగానే మహాత్ముని కార్యదర్శియైన ప్యారేలాల్ గారిని కలుసుకొన్నారు తర్వాత సూపరింటెండెంట్ కొన్నినిమిషాలు మహాత్మునితో మాట్లాడినారు వీరెందుకు వచ్చింది ఏంమాట్లాడిరహస్యంగావుంది పత్రికా విలేఖరులెల్ల వివరాలడిగినారు కాని ఖుఫ్యా ఆఫీసర్లు చెప్పటానికి నిరాకరించినారు

—

మహాత్ముని ఆజ్ఞానుసారం

—

పండిత జగదీశనారాయణ తివారీగారిదివరకు ప్రచ్ఛన్నంగావుండిరి. కాని మహాత్ముని ఆజ్ఞానుసారం వారు బల్లియా (సం. ప్రాం) డిస్ట్రిక్టు మెజిస్ట్రేట్ ఎదుట తమ్ముతాము బహిరంగపరచుకొనిరి. వెంటనే బల్లియాకు పోట జైలులో నిర్బంధింపబడ్డిరి.

ఇదివరకు అజ్ఞాతవాసంలోనున్న మరొక సుప్రసిద్ధ కాంగ్రెసు కార్యకర్త శ్రీ కుంజ్ చంద్రగిరిగారు మహాత్ముని ఆజ్ఞానుసారం న్యాయస్థానంలో తన్నుతాను బహిరంగపరచుకొనెనని సంయుక్త ప్రాంతంలోని కంటూయినుండి వచ్చినవార్త తెలుపుచున్నది. రెండు సంవత్సరాలనుండి పోలీసు వీరిని పట్టుకోవటానికి ప్రయత్నిస్తూ వున్నదనీ వీరిజాడ తెలిపినవారికి (౫౦౦) రూపాయిల బహుమానం యియ్యబడుతుందని ప్రభుత్వంవారు ప్రకటించినారనిగూడా తెలియుచున్నది.

—

రాజు — నరకాధికారి

జనూరాజ ప్రియప్రజాదుఃఖారీ
సోనృపఅవస్ నరక్ అధికారీ

ఏరాజురాజ్యములో ప్రియప్రజలుదుఃఖారులగుదురో ఆరాజు అవశ్యముగా నరకానికి అధికారి అవుతాడు అనితులసీదాసు రామాయణములో వ్రాసినాడు. సేవునీ అనిపట్నంలో కొందరు వ్యాపారులుతమ జాబులపైన హిందీ గీతికను ముద్రింపు కొన్నారు. రబ్బరు స్టాంపులపై దానిని చెక్కించితమ జాబులపై ముద్రలు కొట్టుకుంటున్నారు. అదిపోలీసువారికి ఆగ్రహం కలిగించినది. అట్టి జాబులను, రబ్బర్‌స్టాంపులను జప్తు చేసినారు-

—

గాంధీ-జిన్నా సంప్రదింపులు

బొంబాయి ౧౫వ సెప్టెంబరు

మహాత్ముడు ఈదినం ప్రశాంతంగా నడిపినాడు. శ్రీమతి సరోజినీనాయుడు, డా॥ జీవరాజు మేహతా ఇంకా ఒకరిద్దరు తప్ప ఎవరూవీరిని కలుసుకోలేదు.

ఎన్నడు లేందినేడు పోలీసువారు ప్రత్యేకంగా కట్టుదిట్టాలు చేసినారు. ముఖ్యంగా సాయంత్రంపూటప్రార్థనలు జరిగే టప్పుడు మలబారుహిల్ కు పోయే పతి వారిమీద పోలీసు నిగా వుంచినారు. ఇందుకొరకు ప్రత్యేకము పోలీసు సిబ్బంది కూడా తెప్పించ బడ్డది.

ఈపోలీసుల ఆవోకి నుండి, ప్రశ్నల నుండి పత్రికా రచయితలు గూడా తప్పించుకోలేక పోయినారు.

ప్రార్థనల తర్వాత మహాత్ముడు నడుచుకుంటూ బిర్లాహౌసుకు వెళ్ళెను. వారికి సమీపంగావున్న వారి మీద పోలీసులదృష్టితీవ్రంగాపడుతూవుండెను. వాలంటీర్లతర్వాత పోలీసులు గూడా మహాత్ముని చుట్టుముట్టియుండిరి

ఈపోలీసు 'బందో బస్తు' ఎందుకైవుంటుంది అనేప్రశ్న ప్రతిచకవరిని బాధించవచ్చు అయితేపైన ఉదహరింపబడిన ఖుఫ్యాపోలీసు అధికారులుమహాత్ముని దర్శించినారన్నే వార్తకు-పోలీసుల ఈ కట్టుదిట్టాలకు తప్పకసంబంధం వుంటుందని పెద్దలు అభిప్రాయ పడుతూన్నారు.

—

గోలకొండపత్రిక

తారణ సం॥ ఆశ్వీజ శు॥ ౪ గురువారము

విద్యామహాసభ

హైదరాబాదు రాష్ట్రములో రెండు విద్యామహాసభలు జరుగుతూ ఉన్నవి. విద్యలో [illegible]పిచిన ప్రాంతములో ఈ ఉత్సాహము ద్విగుణీకృతమగుట సమంజసమే. కాని రెంటికిన్నీ ఏదోయొక్క లోపమున్నది.

ఒకటి ప్రభుత్వ విద్యామహాసభ అనిపించుకొంటుంది. అందు అధికారులే ఎక్కువగా పాల్గొంటున్నారు. అందుచేత ప్రజలకు దానివిషయమై శ్రద్ధలేదు. ఈ అధికార విద్యామహాసభలో ముల్కీభాషలను గూర్చిన చర్చ నొకదున్నా వినలేదు. అంటే వారికావిషయము ప్రధానముకాదన్న మాట. ఈ అధికారమహాసభకు ద్రవ్యం బాగా ఉన్నది. ఉన్నందుకు చిత్రమేమిన్నీ లేదు. కాని చిత్రమేమనగా వారు విద్యార్థులకు బాకీలు, ఉపకారవేతనాలు ఇస్తున్నారు. ఎవరెవరికిస్తున్నారో తెలుపండయ్యా అంటే సహాయంపొందే విద్యార్థులు తమపేరులు బయటపెట్టుటను పసందుచేయరని అంటున్నారు. ఎక్కడైనా విద్యార్థులు ఉత్తములై ఇనాములు పొందుచున్నారంటే తమపేరులను ప్రకటించితే వారు విని సంతోషిస్తారు. ఇక్కడ మాత్రము అట్టి విద్యార్థులు సిగ్గుపడుతారు !! ఈ అధికార విద్యామహాసభ ప్రజలను ఆకర్షించలేదు.

ఇక రెండవ విద్యామహాసభ ప్రజా విద్యామహాసభ అని అనిపించుకొన్నది. ఇది ప్రజలను బాగా ఆకర్షించినది కాని దీనిలో పట్టుగా పనిచేసేవారే కానవచ్చుటలేదు. దీనికి ద్రవ్యంలేదు. ఇదంతా మననాయకుల దృష్టిలోపము వల్ల కలిగిందే కాని దేశలోపమువల్ల కాదు. మన నాయకులు గట్టినాయకులైతే వారిపేరు చెప్పితే వేలకొలది జనులు ఉబికిరావలెను. లక్షలకొలది ద్రవ్యము ప్రోగుకావలెను. అట్టి త్యాగులు అట్టి శ్రద్ధకలవారు అట్టి నిస్వార్థులు కానరారు. వారు అనుయాయులను దేశసేవకులను సిద్ధము చేయలేదు. మొత్తము భారతదేశములో ఇంకా దానగుణమున్నదంటే హైదరాబాదు రాష్ట్రములోనే ఉన్నదనవలెను. ముక్కుమొగము లేనివారు, దిక్కులేనివారు ఏదో పనిపేరుపెట్టుకొని ఏపల్లెకు పోయినా నాలుగు రూకలు ఇన్నిరూకలు దొరకును. బొంబాయిలో కోటీశ్వరులు గాంధీ మాళవీయవంటివారికే ఒసగుతారు(?) ఇది లెక్కకాదు. నిజాంరాష్ట్రములో ప్రతిపల్లెలోకూడా ఇంతో అంతో లభించును దానికై గాంధీ అవసరములేదు- మాళవీయ అవసరములేదు- ఇట్టి సౌకర్యముండియు ఈ విద్యామహాసభకు ద్రవ్యములేదంటే ఎంతలోపమో ఊహించుడు.

మననాయకులకు విద్యామహాసభమీద అభిమానమెంతకలదో తెలియదు- ఉండిన వారైనచో ఐదేండ్లకొకమారు మహాసభ నెందుకు చేస్తున్నారు. అభిమాన ముండేవారైతే దీని కీగతిపట్టదు. అభిమానముంటే దీనికి ద్రవ్యమేర్పడియుండును. నూర్లకొలది ప్రజాసేవకులేర్పడియుందురు. మనఆంధ్ర మహాసభలో ఇప్పుడు కమ్యూనిస్టుతత్త్వముపై పోట్లాడుకొంటున్నారు- పత్రికలనిండా [illegible] వాదులవాదాలతో నింపుతున్నారు. అది చాలదని బెజవాడనుంచి కట్టలు కట్టలు అచ్చుకొట్టించి దిగుమతి చేస్తున్నారు. కొన్ని మాసాలు [illegible] వారే వాటినన్నిటిని చదువుకొంటున్నారు- ఇక ఆంధ్రమహాసభ [illegible]కి భాషాభిమానం నశించినందున అభివృద్ధి పథమేర్పడియుండెను. విద్యాశాఖలో ముల్కీభాషలను ఏవిధంగా అణచివేస్తున్నారో మననాయకులు గుర్తించికూడా ఊరకున్నారు. వారు రాజకీయంగా ఏమో సాధింతుమనుకొన్నారు- అదిసాధించితే అన్నీ వస్తవనుకొన్నారు మనకు బాధ్యతాయుత ప్రభుత్వము దొరకదని [illegible] నిజాం ప్రభువుగారు సెలవిచ్చినది మన నాయకులు విని యుండవచ్చును. ఇక రాజకీయముగా మన నాయకులేమి సాధించుతారో ఏమో-

ఇట్టి అవలక్షణాలతో అవస్థపడే యీ విద్యామహాసభకు మరొక దుర్గతి పట్టింది- దానికి సెలవు దొరకలేదు- వాగ్బంధన శాసనములో అయిదుదినాలు ముందుగా తెలుపకుంటే చాలునని నియమమున్నా అనుభవాన్నిబట్టి ముందుగానే తెలుపుకొంటే మంచిదని మనవారు నెలముందుగానే సర్కారు వారికి తెలుపుకొన్నారు- సెలవు దొరకియుంటే ఈనాడు సభ ముగిసిపోతూ ఉండెను- కాని యేమి వక్రించినదో యేమో ఇంకా తెలుపక సెలవిచ్చినామని [illegible] ప్రభుత్వము [illegible] తూష్ణీంభావము వహించినారు- విద్యామహాసభ ఆగిపోయినది మరెప్పుడు జరుగునో యేమో ప్రభుత్వాను మతిపై ఆధారపడియున్నది- ఇదీ మన అవస్థ. మనము మన స్థితిగతిని బాగా మననం చేసుకోవలెను- చేసుకొని ఏమి చేయవలెనో నిర్ణయించుకోవలెను- నాయకులు దేశసేవకులు విద్యాసమస్యలపై రాజకీయాలకన్న మించిన శ్రద్ధ వహించవలెను.

చందా హెచ్చింపు

౧౯౪౫ జనవరి నెల ప్రారంభము నుండి గోలకొండ పత్రికచందా సంవత్సరానికి రూ॥ ౧౦ నిర్ణయింపబడినది. [illegible] బ్రిటిషిండియాలో సంవత్సరానికి ౭ రూపాయలు అర్థసంవత్సరానికి ౩-౧౨-౦ రూపాయలు.

కాగితాల ధర విపరీతముగా పెరుగుతూ పోయెను. కాని తగ్గుదలకానరాలేదు. సైన్యం(?), అచ్చుసిరా ప్రతివస్తువు ధరపెరిగి ఖర్చు అధికమై పోయినవి. ఈ దినాల్లో నష్టము భరించకలిగినది కాదు. బ్రిటిషిండియాలోని తెలుగు పత్రికలు సంవత్సరానికి ౬ నుండి [illegible] కల్దాయలు [illegible] పత్రికలను [illegible] పుటలు [illegible] హెచ్చింపు పొందకలు [illegible] మేము ౬ రూపాయల [illegible] స్థిరపరుపగలము.

జొన్న [illegible]

శంకరంపేట ౧౭ సెప్టెంబరు [illegible] మా గ్రామమునకు మొన్నటిరోజున శ్రీ తహసీల్ దారుగారు విజయముచేసియుండిరి. [illegible] గ్రామ పురజనులు సుమారు ౩౦౦ మంది వారివద్దకు [illegible], శ్రీ తహసీల్దారుగారు [illegible] కొందరు, [illegible] విచారించెదనని సెలవిచ్చిరి, [illegible] (పౌనరీలు) [illegible] జొన్నలు [illegible] ప్రసక్తవంతో [illegible] నాగరికులకు [illegible] ప్రతి [illegible] శ్రీ తహసీల్ దారుగారి ప్రవర్తన [illegible] విపరీతముగా జరిగినది. ప్రజ [illegible] మాట్లాడి [illegible] సమస్యను పరిష్కరించుటకు [illegible] బలహీనులను [illegible] వెళ్ళిపోయెను, బెదరించిరి.

శ్రీ తహసీల్ దారుగారు [illegible] జొన్నలు [illegible] వెళ్ళగా మీరు తహసీల్దారువద్ద [illegible] జొన్నలు [illegible] బెదరించుచున్నారు. [illegible] అయ్యా [illegible] ఎదురుచున్నారు

ఆహార సద్ధారాలు రాత్రి అమ్మరాదు

సెప్టెంబరు ౨౨ వ తేదీనుండి బొంబాయి నగర మునందలి వినోద స్థలాలలో ఏవిధమైన ఆహార సద్ధార్థములుకూడా —ఫలహారములు పానీయములు— [illegible] తెల్లవారుజామున ౫ గంటల వరకు అమ్మకుము వీలులేదు అట్లు అమ్మకమునకు ఆజా [illegible] పోలీసు సూపరింటెండెంటు [illegible] ప్రత్యేక ఫర్మానా (అజ్ఞాపత్రం) పొందవలెనని, బొంబాయినగర పోలీసు కమీషనరు ఆజ్ఞాపించినాడు.

చిత్రప్రదర్శనము

కస్తూరిబా జాతీయ స్మారకనిధి సహాయార్థము

కస్తూరిబా జాతీయ స్మారక నిధి సహాయార్థ [illegible] రెడ్డిగారు చిత్రప్రదర్శనమును [illegible] ఏర్పాటు చేసినారు- [illegible] (బొంబాయి [illegible]) [illegible] భారతీయ [illegible] దృశ్యాలు [illegible] సుమారు ౩౩ చిత్రాలు ప్రదర్శింపబడినవి. రెడ్డిగారి భౌగోళిక దృశ్యాలు అద్భుతంగానుండెను. [illegible] గాని చిత్రాలు రెడ్డిగారి ప్రతిభను చాటుతూ ఉండెను.

"[illegible]" ప్రత్యేక ఆకర్షణకు పాత్రమైంది "గ్రామసీమ, సీయకారోము "[illegible]" "[illegible]" ఈ చిత్రాలు కూడా ఆకర్షణీయంగా [illegible]

[illegible] చిత్రాలు ప్రభావం రెడ్డిగారిపై [illegible] చిత్రాలు [illegible] శ్రీ రెడ్డిగారు [illegible] చెప్పవచ్చును

యూనిఫారంతొడగుట

నానా భాయీ [illegible] యూనిఫారం [illegible] అంగీకరించని [illegible] నాగరికత [illegible] న్యాయసభ [illegible] గిరఫ్తారు [illegible] ఇప్పుడు [illegible] పోలీసు [illegible] ఈ అభియోగం [illegible] గంటలు [illegible] న్యాయస్థానంలో విచారించబడనున్నది.

తెలుగునారి దుస్తులు

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారు M, A,

(ఈవ్యాసము హైదరాబాదు రేడియోవారి అనుజ్ఞతో, వ్యాసకర్తకృతజ్ఞతాపూర్వకముగా ఇందు ప్రకటింపబడుచున్నది.)

ఆనాటినుండీకూడా ఆంధ్రజాతి తన వేషభాషల్లో ఒక వైశిష్ట్యం కలిగి ఉంటూంది. అందుకు [illegible] ఉంటూందని [illegible] "స్వస్థాన వేషభాషాభిమతా, సంతోరసపుంజవద్దాయత" [illegible] అంధ్రులు రసాభిమాన [illegible] తమ భాషాకావ్యములను [illegible] అన్నాగే సౌందర్యాభిమానులై తమ జాతీయమైన వేషమును [illegible] వేసుకొని [illegible] ఆకాలపు తెలుగువారు [illegible] వేషమునే [illegible] [illegible] వేషం [illegible] "నీవేషమేమి" [illegible] "ఏమిటో" [illegible] వేషం [illegible] ఉన్నాయి.

[illegible] ప్రాచీనకాలంలో [illegible] తెలుగు [illegible] ప్రత్యేక వేషం [illegible] ఉదాహరణకు [illegible] అయినప్పటికీ [illegible] సంస్కారమును [illegible] వారి వేషంలో [illegible] మన భారతదేశంలో హిందువుల సామాన్యంగా ఒకరకం వేషమును [illegible] ఒకరకం వేషమును [illegible] భారతీయుల వేషంలో హిందూ [illegible] [illegible] సౌందర్యాభిమానులు. [illegible] సౌందర్యానికి [illegible] [illegible] ప్రాధాన్యం [illegible] ఆ ప్రధాన [illegible] వేషభాషల్లో [illegible] చూపిస్తూ ఉంటాయి [illegible] సిద్ధాంతాన్ని [illegible] నిరాడంబరత సౌందర్యాభివృద్ధి [illegible] కొన్నాయి-

ఇప్పటికీ [illegible] ఆంధ్రులవేషంలో తెలుగుతనం [illegible] అచ్చొత్తినట్టు ఉండేది- (బొమ్మల్లో మగవారు [illegible] కూడా [illegible] పెట్టుకొనేవారు. శ్రీకృష్ణదేవరాయలవారు [illegible] కుళ్ళాయి [illegible] ధరించేవారట- [illegible] తెల్లని [illegible] పట్టుకొంటే [illegible] అవి ప్రొద్దున్న స్నానానికవచ్చిన బ్రాహ్మణులు [illegible] ఆయన [illegible] పెద్ద [illegible] [illegible] నిరాడంబరత్వము [illegible] ఉండే. నాజూకుతనం, అంతా ఆడవాళ్ళ చీరల్లో కన బడేది, పిల్లలు సొమ్ముపెట్టుకొని ఉంటారు పాటలు వినలేదా?

> అత్తవారు పెట్టారు - అల్లుమళ్ళచీర
> దొడ్డవారు పెట్టారు ఉల్లిపొరచీర
> మామవారు పెట్టారు - మల్లెమొగ్గచీర
> కోమటూరు పెట్టారు- గోసుబుప్పచీర

సాంప్రదాయం వేశభాషలతోటి మనకు సంబంధం [illegible] తెలుగుతనం [illegible] పట్టుచీరల్లో [illegible] [illegible] పెద్దవాళ్ళ [illegible] వ్యవహారరీత్యా [illegible] ప్రభువులు [illegible] వేషభాషలను [illegible] [illegible]

[illegible] ఆంగ్లభాషా [illegible] ఆంగ్ల [illegible] దేశమంతటా [illegible] [నేటికి మనతెలంగాణా ఆంధ్రసోదరులు [illegible] ఆత్మరాజు [illegible] పురుషులు [illegible] ధరించి [illegible] సామాన్య మానవులు [illegible] వంగవస్తూ ఉంటాడు]

మనదేశంలో జాతీయోద్యమం ప్రబలిన ప్పటినుంచీ [illegible] మహాత్ముడు [illegible] జాతీయ [illegible] భారతభూమి [illegible] బెంగాలీ [illegible] చీరలు [illegible] గృహలక్ష్మి [illegible] [illegible] ఉన్నాను అందచేనం [illegible] సాహసిస్తున్నాను.

[illegible]

కరీంనగరం జిల్లాలో గాంధిజయంతి బహిరంగ సభలు

కరీంనగరం జిల్లాయందు ఈ క్రింది కేంద్రము లలో బహిరంగ సభలు (జే)ఫారంద్వారా [illegible] [illegible] ౨-౧౦-౪౪ న నాడు ఆం. మ. స. జిల్లా సంఘము ద్వారా పంపబడినవి

౧. కరీంనగరం	[illegible]-౪౪ ఫ.
౨. [illegible]పురం	[illegible] ౪౪ ఫ
౩. [illegible]	[illegible]-౧-౪౪ ఫ
౪. బండపల్లి	[illegible]-౧-౪౪ ఫ
౫. పెద్దపల్లి	[illegible] ౧-౪౪ ఫ

ఇట్లు
ఎం. ప్రభాకరరావు
[illegible] ఆం. మ. స. క. జిల్లాసంఘకార్యదర్శి

వనపర్తి సంస్థానం

శ్రీరాజాగారి పట్టాభిషేక మహోత్సవం

(ఉపవిలేఖరి)

[illegible]

ఈ సంస్థానంలో తా॥ ౨౨ ఆబాను ౧౩౫౩ ఫసలి రోజు శ్రీ రాజాగారి పట్టాభిషేక మహోత్సవము కానున్నదని పెంటలేమోత్సవారంభము జరుగుచున్నది. గ్రామవీధులలో మరికొన్నింటియందు కెలండ[illegible] శుభ్రపరచుచున్నారు. మరియు ఆడంబరమైన చిత్రవిచిత్రములు చేయుచున్నారు. పట్టాభిషేక మహోత్సవము చూడవలెనని వచ్చేవార్కి ఉచిత భోజన సౌకర్యములు చేయుచున్నారు. ఇట్టి భోజనసౌకర్యం నిమిత్తం సంస్థాన గ్రామాలనుండి [illegible] తెప్పించుటకు ఏర్పాటు చేయుచున్నారు. గ్రామంలో [illegible] ఏర్పాటుచేయుటకు [illegible] శ్రీ రాజాగారు ౧౩-౧౨-౫౩ ఫ రోజు [illegible] నగరంనుండి వనపర్తికి విచ్చేయుదురని తెలియుచున్నది. ఇట్టి పట్టాభిషేక మహోత్సవమును గురించి స్థానిక తాలూక్దారుగారు తహసీల్దారు గారు, కప్తాను సాహెబు గారు, పోలీసు [illegible] గారు, గిరదావరు గారు ముఖ్యముగా శ్రద్ధవహించి పనిచేయుచున్నారు.

ఖమ్మం గుమాస్తాల సంఘ ద్వితీయ వార్షికోత్సవము

(స్వవి.) [illegible]

[illegible]

గాంధీ జయంతి

[illegible]

సి. [illegible]
కార్యదర్శి

కల్లూరు గోదాం పరిస్థితులు

[illegible]

ఇట్లు
కోటయ్య చౌదరి

౨౨ [illegible]

మ్యూజియం ప్రారంభోత్సవ [illegible]

(స్వవి.)

[illegible]

చేనేత పారిశ్రామికుల విజ్ఞప్తి

[illegible]

రఘునాథ్ [illegible]

[illegible]

౧౦. ఖమ్మం [illegible] కమిటీ సమావేశము

[illegible]

(ఖ) కష్టించి పనిచేయువారందరికి [illegible] ఒక్కొకటికి ఒకసేరు [illegible] యివ్వాలి.

(గ) జొన్నలు [illegible] లేని ప్రజలకు జొన్నలు [illegible] బియ్యం యివ్వాలి.

౩. ఖమ్మం జిల్లా కేంద్రం మార్పు:-

[illegible]

భారత కాంగ్రెసు నాయకులగు మహాత్మ గారి జన్మదినోత్సవ సందర్భమున [illegible] ఖమ్మం పట్టణంలోని [illegible] రంగసభ [illegible] తీర్మానించుచున్నారు. ఇట్లు

పి. రంగారావు,
కార్యదర్శి

చందా దారులకు గమనిక

మీకు మా కార్యాలయమునుండి జవాబు, అవసర మున్న జవాబి కార్డులు వ్రాయండి.
మీచిరునామాకు [illegible] మీ చందా నంబరుతో సహా వ్రాయండి. ఇట్లు
గోలకొండ కార్యాలయము

కామరేడులు కాంగ్రెసుకు చేసిన అపచారం

కాంగ్రెసును దూషిస్తూ కాంగ్రెసువాలాల మంటారు

కాంగ్రెసు సంఘమునుండి కమ్యూనిస్టులను తొలగించవలెనని సంయుక్త ప్రాంతాల కేంద్ర కాంగ్రెసు సంఘమువారు చేసిన తీర్మానాన్ని ఖండిస్తూ "అది అనుచితము రాజకీయ అపచారము" అని డా॥ జడ్. ఏ. అహమ్మదుగారు ఒక పత్రికా ప్రకటన చేసినారు ఆ ప్రకటనను విమర్శిస్తూ పి. డి. టాండన్‌గారు ఇట్లు వ్రాసినారు.

కాంగ్రెసునుండి కామ్రేడ్లను తొలగించేటట్లా తాన్ని చూసి ఆతని లోపలి ప్రపంచం ఆనందిస్తుంది, దీన్ని కర్తవ్యదానముగ భావిస్తారు; సం. ప్రాం. కాంగ్రెసుసంఘం ౩౦ జూలై ౧౯౪౮లో ఆమోదించిన విధానాన్ని ఎలుగెత్తి మరోసారి చాటడం తప్ప ఆటీర్మానంలో క్రొత్తదనం ఏమీలేదు;

నాటినుండి కమ్యూనిస్టులవైఖరి నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్నట్లు దిగజారుతూ వున్నది. కాంగ్రెసు విధానాన్ని, కార్యక్రమాన్ని ఇంత ఘాటుగా ప్రతిఘటించిన కామ్రేడ్లు గడచిన సంవత్సరపు కష్టకాలంలో కాంగ్రెసు ప్రతిష్ఠను పాడుచేయటానికి శక్తివంచనలేకుండ పాటుపడ్డారు; కమ్యూనిస్టులను కాంగ్రెసు సంఘంలో ఉండటానికి అనుమతించటం ఎట్లు సాధ్యమో విజ్ఞులైన జడ్. ఏ. అహమదుగారు తెలిసికోజాలనందుకు ఆశ్చర్యం వేస్తున్నది.

విచిత్రవాదం

కాంగ్రెసు విధానాన్ని, దాని కార్యక్రమాన్ని అంగీకరించే ప్రతివ్యక్తి కాంగ్రెసువాదియని మహాత్ముడు ఇదివరకే సెలవిచ్చియున్నాడు. మాకాను లేదు సోదరులు కమ్యూనిస్టుపార్టీ విధానాన్నే అంగీకరిస్తారు ఆపార్టీ కార్యక్రమాన్నే అంగీకరిస్తారు ఆపార్టీ కార్యక్రమాన్నే అవలంబిస్తారు కాని కాంగ్రెసువాదుల మంటారు కాంగ్రెసువాలాలమనిపించుకోవాలని కోరుతూవుంటారు; వీరివాదాన్ని విచిత్రమైనదిగా మరేమనాలో ఊహించటానికే వీలులేకుండా వున్నది.

కమ్యూనిస్టు కుటుంబ కత్తెన "పీపుల్స్ వార్" పత్రిక గాంధీమహాత్ముని నాయకత్వాన్ని "మత నాయకత్వ"మని దండోరా వేసింది, ఎప్పుడూ లేని కమ్యూనిస్టు భయంకరంగా గొప్ప సంస్థను గొప్ప సంస్థను దూషించటం ఒక ఈదేశంలోనే సాధ్యం. మాకష్టకాలంలో "పీపుల్స్ వార్" పత్రిక కాంగ్రెసును గూర్చి వ్రాసిన వ్రాతలన్నిటిని ప్రకటిస్తే అవి కాంగ్రెసుకు విరుద్ధంగా జరిగిన ఘోరాతిఘోరమైన రాజకీయ కుట్రను ఏమహాచక్రవర్తియైనా గ్రహించగలడు.

మాచర్య న్యాయబద్ధమైనది

తమ "కమ్యూనిజం" మాటాడుతూ పద్ధతిని కాంగ్రెసు ద్వారా ... కాంగ్రెసు ... సంఘం ఏమీ పొరపాటు చేయలేదు కాని ఈ చర్య సంపూర్ణంగా న్యాయబద్ధమైనది. కమ్యూనిస్టులు చాలా కాలం ఇదులో వున్నారు. దయచేసి దేవుని చేసుమీదనైనా వారు వెళ్లిపోవలసిన సమయం ఆసన్నమైంది, అఖిలభారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు ... కాంగ్రెసు నుండి కమ్యూనిస్టులను పట్టికట్టి బయటికి నెట్టివేయటం జరుగుతుంది ఈ స్త్రీ వేశాలు కమ్యూనిస్టుల ధైర్యంగా ... వుంటుంది ... ఆంగీకరించవలసి వుంటుంది ... కీర్తిప్రదమైంది గూడాను.

ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెసు ఉపేక్షించటం ... అత్యాహిత్యంతో ... పద్ధతికి కమ్యూనిస్టుల ... కాంగ్రెసు సంస్థ ... కామరేడ్లను మిగిలినవి ...

శ్రీ శే॥ మా॥ అన్నపూర్ణాదేవిగారి ౧౭వ స్మారక దినోత్సవము

శ్రీ శే.మా. అన్నపూర్ణాదేవిగారికి ఇదివరలో పదునారు స్మారక దినోత్సవములు జరిగినవి. ౧౯-౧౦-౪౮న పదునేడవ స్మారక దినోత్సవము జరుగనున్నది. అన్నపూర్ణాదేవిగారు దిగంతముల నా ... యశశ్చంద్రికలచే ప్రఖ్యాతి ... దేశసేవా ధురీణులై మహాత్మునకు ... వీరనారీశిరోమణి. ఈమె సామాన్యులు కన్నులు తెరవక ముందే ... సంస్కరించినది ఈమె జగత్ప్రసిద్ధ దేశసేవకులైన ... దేశభక్తి; స్వరాజ్యరక్తి, ... నర్తకియైన ... భారత దేశ దౌర్భాగ్యముకలన ఈమె పరమపదించినది. ... భారతమాత ... అవతరింపజేయుట భారతీయులకు ... ఆంధ్రులకంద ... కష్టసుఖములు ... తన స్వాతంత్ర్యజీవితమును దేశసేవకై వినియోగించి పరమపదించి ... అమరత్వము ... ఆంధ్రదేశమందల్లడ ... స్మారకదినోత్సవములు చేసి ఆంధ్ర ... తమ దేశభక్తిని ప్రకటింతురుగాక.

ఇట్లు విన్నవించు

పా. కనకమ్మ, సౌ. భారతీదేవి, సు. దుర్గాబాయమ్మ, తు. రాజేశ్వరమ్మ, జా. సీతామహాలక్ష్మమ్మ. చూ. చుక్కమ్మ, చూ. రత్నమ్మ, మ. ప్రభావాంబ, బ్రో. లక్ష్మీబాయమ్మ, వ. సీతామహాలక్ష్మమ్మ, దే. సత్యవతమ్మ, కె. అచ్యుతాంబ; కే. శ్యామలాదేవి ఈ.రత్నమాంబ, మ, కమలమ్మ

మహాత్ముని ఎందలింపు

బొంబాయి ౧౪-౮-౪౮

నిన్న మహాత్ముని ఆశేషులు దర్శించటానికి వచ్చినారు శ్రీయుతులు మధురాందాసు, తిలకజి ... సారాభాయి. ఎ. కె. ... రావు ... గోకులదాలాల్ శివలాల్ ఎ. ఎల్. ... గారలు ... మహాత్ముని దర్శించినారు

ప్రార్థనకుముందు

మహాత్ముడు ... ప్రార్థన ... గూడ దర్శించినారు

తన ... (ఆటోగ్రాఫ్) ... తప్పించుకొనిపోతూ ... తప్పుతలు ... తండ్రి ... ప్రార్థన సమయంలో ...

సుభాష్‌చంద్రబోసుగారి తమ్ముడైన సతీశ చంద్రబోసుగారు శ్రీమతి సరోజినీనాయుడుగారు గూడా మహాత్ముని దర్శించినారు

...ంఢపత్రిక

...onda Patrika

Monday and Thursday Hyd...bad Dn.

The only Popular Paper that reaches the masses in the Dominionns

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

21—9—1944

శ్రీ. జొ. సత్యనారాయణ గారికి అస్వస్థత

సుప్రసిద్ధ వక్తలును బహు గ్రంథకర్తలును త్రిలింగ పత్రికా సంపాదకులును బ్రహ్మశ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు నిన్నటి నుండి అనగా ది: [illegible] నుండి అనారోగ్యులైయున్నారు. విరామము విశ్రాంతిలేని యుపన్యాస కార్యక్రమములచే వారిశరీరము బడలి తీవ్రజ్వర శిరోవేదనకు కారణమైనది, డాక్టర్ల సలహాను ననుసరించి కొంతకాలము సంపూర్ణ విశ్రాంతి నందుటకై యనుమతి [illegible]యున్నది.

కాన యిటీవల [illegible] యీ [illegible] సమావేశ కార్యక్రమమును [illegible] పట్టణంబులలోని సంస్థలకు [illegible] తెలియజేయుటకు [illegible] యీ దైవిక సంఘటన [illegible] సంస్థల వారు క్షమింప ప్రార్థించుచున్నారు.

[illegible] శారదా గ్రంథాలయ వార్షికోత్సవము [illegible]

[illegible] ఎర్రాప్రగడ గ్రంథాలయ వార్షికోత్సవము [illegible] వరంగల్, డోర్నకల్, ఖమ్మం, బెజవాడ, అన్నవరం, రాజమండ్రి, పిఠాపురం, భద్రవరం

ఇయ్యది వారి యానతి మేరకు పత్రికాముఖమున ప్రకటింపబడినది. వారి [illegible] విశేషము [illegible] ప్రార్థితులు.

అ. వే. దత్తాత్రేయశర్మ

[illegible] సికింద్రాబాద్ (ద)

మ.ఘ.వ. నిజాంసేటు రైల్వే

1890 సంవత్సరపు ఇండియా రైల్వే చట్టమునందలి 75 వ నియమమును అనుసరించి యీ క్రింది ఉదహరింపబడిన వస్తువులు పార్సిళ్ళలోగాని, ప్యాకింగులలోగాని పంపునప్పుడు రు. 100 ల విలువ కంటె ఎక్కువ యున్నప్పుడు తప్పక భీమా చేయించ వలయును.

వస్తువుల వివరము:

1 బంగారము వెండి నాణెములుగాని లేక పట్టిచే గాని ఏదైనా వస్తురూపమునగాని లేక గాని
2 గిల్టు సామానులు
3 వెండి బంగారపు జరీగాని లేక బట్ట గాని (వీటిలో ఆఫీసర్లయొక్కయు సోల్జర్లు, సైలర్లు, పోలీసు ఆఫీసర్లు, మిలిటరీ ఆఫీసర్లు, లేక యూనిఫారం ధరించవలసిన ఏ ప్రభుత్వ అధికారిగాని బ్రిటిషు అధికారిగాని ఇతరవిదేశీ ఉద్యోగిగాని వారి బట్టలలో యుండు జరీ [illegible] వర్తించదు
4 ముత్యములు, [illegible] నకిలీ ఆభరణములు, [illegible] చిన్న ఆభరణములు
5 చేతిగడియారములు, పెద్దగడియారములు [illegible] మొదలయునవి
6 గవర్నమెంటు సెక్యూరిటీలు
7 గవర్నమెంటు స్టాంపులు
8 బిల్సు ఆఫ్ ఎక్స్చేంజి హుండీలు ప్రామిసరీ నోట్లు ఆరక్షు బ్యాంకునోట్లు చెల్లింపుకొరకయి పంపబడే యితర సెక్యూరిటీలు
9 భూగోళపటములు, వ్రాతలు [illegible]
10 పెయింటు చిత్రాలు చెక్కడములు లితోగ్రాపులు ఫోటోగ్రాపులు కట్టె [illegible] పుస్తకలు యితరశిల్పసామగ్రి
11 [illegible] అన్ని గాజు సామానులు లేక [illegible] వస్తువులు
12 [illegible] వస్తువులతో [illegible]
13 శాలువలు
14 లేసు చర్మములు
15 పల్లకుంపు
16 గాంజా చరసు భంగు మొదలైన మత్తుపదార్థములు
17 దంతము తయారుకైన [illegible]
18 అంబర్ కస్తూరి చందనతైలము [illegible] అత్తరు తయారుచేయు సుగంధద్రవ్యములన్ని
19 గానసామగ్రి రసాయనశాస్త్రసామగ్రి
20 ఇండియా రబ్బరు మోటుకి
21 [illegible]
22 గురు చందనము
23 అత్తరులు
24 జవార్ [illegible]
25 సినిమాటోగ్రాఫు ఫిలిములు దాని సంబంధించిన యితరసామగ్రి
26 ప్లాటినం
27 ఇరిడియం
28 పల్లాడియం
29 రేడియం దానితో జేయబడిన వస్తువులు
30 టాంటలం
31 ఆస్మియం
32 రుథీనియం
33 రోడియం
34 అగరు [illegible]
35 రేడియో (వైర్ లెసు) సామగ్రి
36 [illegible] జనరల్ గారు [illegible] యిండియా గెజెటు [illegible] ప్రకటించిన ప్రత్యేక ధరలిస్తుంటకర వస్తువులు

భీమా చేయకపోయినచో. అట్టి వస్తువులున్న పార్సిళ్ళు, ప్యాకేజిలు మొదలైనవి నష్టమైన సమయములలో వాటి ప్రతిఫలమును గోరు హక్కుండదు

మీకిదే హెచ్చరిక

చీఫ్ కమర్షియల్ మేనేజరు.

గృహానికి బదులుభార్య

తంత్రిఆనే గ్రామంలో నివసించు రాములాలు ఉమాపుగిరైరాగి నుండి ఒక గుడ్డ [illegible] ఆందుకు బదులు తనభార్యయగు శ్రీమతిగంగాదేవిని ఇచ్చివేసెనుకాని గంగాదేవి ఈవ్యవహారమును ప్రతిఘటించినది పోల్యాఅనుచ్ డి విజన్ ఆఫీసరైన సూరజుసింగు ఏమనుకొత్త మొగనితో సంసారము చేయుటానికి నిరాకరించింది అని పోల్యాలలోని హిందుస్థాన్ టైంస్ ప్రతికావిలేఖరి తెలుపుచున్నాడు

గ్యాసునూనె కోటాతంది

ఇట్టి అవసరాలకై గ్యాసునూనె యూనిటు [illegible] ఘటాకులు చేయబడియుండెనుకాని అగ్నిగింపబడినది [illegible] యథాప్రకారం [illegible] చేయబడినవి [illegible] నుండి [illegible] జరుగుచున్నది.

విలేఖకులుగమనించండి

ముఖ్యముగా ఆంధ్రమహాసభ వారైన సూర్యాపేట,కరీంనగరు, భువనగిరిమున్నగు ప్రాంతాలఆం.మ. సభ విలేఖకులుధాన్యగ్రహణవార్తలుఘాటుగా ఆరోపణలతోకూడినవిగా చాలా పెద్దవిగా పంపుతారుఅవన్నీ ప్రకటించితే వారివార్తలకే సరిపోతుంది ప్రకటించ కుంటేవారికాగ్రహము కలుగు గవచ్చునఅనుగ్రహించివిలేఖకులంతా సంగ్రహముగా ముఖ్యమైన వార్తనే పంపవలెను. ధాన్యగ్రహణ వార్తలన్నీ విలేఖకులపేరులతో ప్రకటింతుము ఇదిగమనింప వలెను.

గో. ప. నం.

గమనిక

ఈ సంవత్సరము మాకార్యాలయమునుండి. [illegible] సంవత్సరము డైరీ వెలుబడుటలేదు. కాన ఆర్డర్లుగాని ఉత్తరములుగాని వ్రాయనక్కరలేదు.

ఇట్లు

గోలకొండ పత్రికాలయము

మ. మ. వ. నిజాంసేటు రైల్వే

1 అక్టోబరు 1944 తేది నుండి నెం. [illegible] మన్మాడు ప్యాసింజరులో సుబర్బన్ ప్రయాణీకులు ఎక్కనివ్వబడరు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు.

[illegible]